Getting to Know God

# దేవుని ఎరుగనారంభించుట

## పెర్సీ బెన్నోమ్ గ్రిమ్స్లే

"నిన్ను నీవు తెలుసుకొనుము" అను ఉక్తితో చెక్కబడిన మాటలు పూర్వపు గ్రీసు దేశములోని అపొల్లో ఆలయమందు వ్రాయబడియున్నవి.

"నిన్ను నీవు తెలుసుకొనుటకంటె" చాల ఎక్కువ ప్రాముఖ్యమైనది నీ దేవుని తెలుసుకొనుట.... ఆయనను నీలోనే తెలుసుకొనుట.

నీవు దేవుని తెలుసుకొనగలవు!-- ఒక పండితుడు తన పురాతన చరిత్రను, ఒక సైన్సు శాస్త్రజ్ఞుడు తన అణు భౌతిక శాస్త్రమును ఎరిగినట్లు గాక ఒక బిడ్డ తనను ప్రేమించు తండ్రిని ప్రియముగా ఎరుగునట్లు తెలుసుకొనగలవు. ఎట్లనగా! దేవుడు ఒక వ్యక్తి, అలాగే నీవును. వ్యక్తిత్వములు ఒకరినొకరు తెలుసుకొను సమర్థత కలిగియున్నారు. "ప్రేమించు ప్రతివాడు దేవుని మూలముగా పుట్టినవాడై దేవుని ఎరుగును." (1యోహా 4:7)

ఆలోచించుము: మానవులమైన మనము వ్యక్తిత్వము (మూర్తిత్వము) ను కలిగియున్నాము. కాబట్టి దేవుడుకూడ తప్పక వ్యక్తిత్వమును కలిగియుండవలెను. ఆయన అలా కలిగియుండక పోతే వ్యక్తులమైన మనము దేవునికి లేనిదానిని కొంత మూర్తీభవించియున్నాము. అయితే దేవుడు మన సృష్టికర్త. మన నేత్రములను రూపొందించిన ఆయనే గ్రుడ్డివాడు కాగలడా? మన చెవులను ఏర్పరచిన తానే చెవిటివాడు కాగలడా? మన మనస్సులను, వ్యక్తిత్వములను ఆలోచించిన ఆయనే మనస్సులేనివాడుగను, వ్యక్తిత్వము లేనివాడుగను ఉండగలడా? అలా కాదు. స్వాభావికముగా దేవుడు ఇంతకంటె ఔన్నత్యము గలవాడు. కాని కనీసం ఇంతమట్టుకైనా తప్పక ఉండి తీరవలెను.

వ్యక్తిత్వానికి మూలమైన దేవుడు ఒక వ్యక్తియైయుండి తెలియబడగల శక్తిమంతుడైయున్నందున మనము కనీసము మూడువిధములుగా ఆయనను ఎరుగగలము: విశ్వాసము ద్వారా, అనుభవము ద్వారా ముఖాముఖిగా దర్శించుట ద్వారా.

(1) విశ్వాసము. దేవుడు నిన్ను ఎరిగియున్నాడనియు ప్రేమిస్తున్నాడనియు నీ ఆత్మీయ తండ్రియైయున్నాడనియు, నీకు సమీపముగా ఉన్నాడనియు నీ క్రియలయందును, నీ సంక్షేమమందును, ~~నీ విషయమై జాగ్రత్త~~ ఆ శక్తి కలిగియున్నాడనియు, నీ విషయమై జాగ్రత్త కలిగియున్నాడనియు విశ్వాసము ద్వారా అంగీకరించుము. దానిని దృఢముగా నమ్ముము అప్పుడు నీవు దేవుని ఎరిగి ఉన్నట్లుగా విశ్వాసము